

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

*** Regd No. 203

విశాలాంధ్ర

704230

సంపుటి 23 సంచిక 167

విజయవాడ 13-9-73 గురువారం

8 పేజీలు 15 పైసలు

పరీక్షలలో

మార్కుల పద్ధతిస్థానే గ్రేడింగ్ విధానం

యూనివర్శిటీ గ్రాంట్స్‌కమిషన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

అత్యంత లోపభూయిష్టంగా, అశాస్త్రీయంగా వున్న మార్కులు వేసే పద్ధతి స్థానే గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ తన నివేదికలో తెలిపింది

59 9 మార్కులు వచ్చిన విద్యార్థికంటె 60 మార్కులు వచ్చిన అభ్యర్థి అధికుడు అన్నభావన ఏమాత్రం సరైంది కాదనిప్రస్తుతం అమలులోవున్న పరీక్షలు విద్యా ప్రమాణాలకు కొలతబద్దలు కావనీ యు జి సి నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు.

విద్యార్థుల సమాధాన పత్రాలకు మార్కులు కేటాయించే పద్ధతిలో రెండు ప్రధానమైన లోపాలు ఉన్నాయి.

ఒక విద్యార్థి యొక్క తెలివినికాని, జ్ఞాపక శక్తినికాని, విజ్ఞానాన్నిగాని. వ్యక్తీకరణ శక్తినికాని, లేక పైన చెప్పిన రెండు మూడు గుణాల సమాహారాన్నికాని మార్కులు ద్వారా కొలవ వస్తు అయితే మార్కులు ఇచ్చే వ్యక్తి అందులో ఏ గుణాన్ని కొలవాలో నిజంగా ఎవరికీ తెలియదు.

అంతేకాక మార్కులు ఇచ్చే వ్యక్తి స్వీయ దోరణులపై కూడా ఆధారపడి ఉంటుంది. ఇది మొదటిలోపం.

ప్రతి సమాధాన పత్రానికి అచ్చికంగా మార్కులు ఇవ్వగలమనుకోవడం పొరపాటు. "అదర్శప్రాయమైన" ఎగ్జామినర్ మాత్రమే అచ్చితమైన మార్కులు ఇవ్వగలరు. అయితే ఆదర్శప్రాయమైన ఎగ్జామినర్లు ఎక్కడాలేరు. ఇది రెండవ లోపం.

ఒక సమాధాన పత్రానికి ఒక ఎగ్జామినర్ 61 మార్కులు యిస్తే యింకో ఎగ్జామినర్ అదే సమాధానపత్రానికి 39 మార్కులు యివ్వొచ్చు

కాబట్టి అశాస్త్రీయమైన ఈ మార్కుల విధానం స్థానే గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టడం ఎముచితం గా వుంటుందని యు జి సి సూచించింది

గ్రేడింగ్ విధానంలో—బెట్టర్ గ్రేడింగ్, వెరిగుడ్ గుడ్, ఫేర్, పూర్, అనే అయిదు తరగతులు వుండవచ్చునని నివేదికలో సూచించారు

బి. వి. ప్రభృతుల ఢిల్లీ పయనం

హైద్రాబాద్, సెప్టెంబరు 12

వేర్పాటువాద కాంగ్రెసు నాయకులు శ్రీ వి. వి. నుబ్బారెడ్డి ప్రధాన మంత్రితోచర్చలు జరిపేందుకు నేడు హైద్రాబాద్ నుండి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

మాజీ మంత్రులు శ్రీయుతులు వెంగళ రావు, జనారెడ్డి, పురుషోత్తమరెడ్డి, రామతంత్రరావు కళ్యాణి, యం ఏ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, గుంటూరు వేర్పాటువాద నాయకులు శ్రీ చేబ్రోలు హనుమయ్యలు కూడ అదే విమానంలో ఢిల్లీ బయలుదేరారు.

అన్నా డి.యం.కె., కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

మదురై, సెప్టెంబరు 12

అధిక ధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ, అన్నా డి యం. కె అ ఏబుచు మేరకు రేపు బంద్ జరుగనున్న దృష్ట్యా ముందు జాగ్రత్తగా పేరుతో మదురైజిల్లా అన్నా డి యం కె ఆర్గనైజర్ శ్రీ యం శంకరపాండ్యన్‌తోసహాపలువురు అన్నా డి యం కె, కమ్యూనిస్టు కార్యకర్తలను నేడు అరెస్టు చేశారు

శ్రీ శంకర పాండ్యన్‌ను నేటి తెల్లవారుజామున అరెస్టు చేసినట్లు అన్నా డి యం కె వర్గాలు తెలియజేశాయి

కార్మికుల ప్రతిఘటన

బ్యూనస్ ఎయిర్స్, సెప్టెంబర్ 12

చిలీలో తిరుగుబాటు చేసిన సైనిక ముఠా ఉత్తర్వుల మేరకు ఫ్యాక్టరీలు వదిలి వెళ్ళేందుకు రాజధాని సాంటియాగోలోని కార్మికులు నిరాకరించారని యిక్కడికి అందిన వార్తలు తెలిపాయి

సాంటియాగో డౌన్‌టౌన్‌లో తమకు ప్రతిఘటన ఎదురవుతోందని సైనికముఠా ప్రకటించింది.

ఇలా ఉండగా చిలీ విదేశాంగమంత్రిని అరెస్టుచేసినట్లు ఒక వార్త అందింది. దీనికి ఎలాంటి ధృవీకరణాలేదు

పార్లమెంటు ఉభయసభలనూ రద్దుచేస్తున్నట్లు సైనిక ముఠా ప్రకటించింది

అలెండీనివాసగృహాన్ని నిన్న ఒకమూక పూర్తిగా లూటీ చేసింది. అధ్యక్షభవనం బాంబుదాడిలో సర్వనాశనమయిందని ఒక ప్రత్యక్షసాక్షి చెప్పాడు

అలెండీ ప్రభుత్వ అనుకూలురకూ, తిరుగుబాటుదార్లకు మధ్య తీవ్ర పోరాటం

శాంటియాగోలో అనిశ్చితపరిస్థితి పైవివిధరకాలవార్తలు

బ్యూనస్‌ఎయిర్స్, సెప్టెంబర్ 12

సాల్వడార్ అలెండీ నాయకత్వానగల వామపక్ష ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు తిరుగుబాటు జరిపిన సైనిక ముఠాకు, ప్రభుత్వ సైన్యాలు, ప్రజలకు మధ్య పోరాటం జరుగుతున్నట్లు ఇక్కడకు అందుతున్న వార్తలు తెలుపుతున్నాయి

అధికారాన్ని పూర్తిగా హస్తగతం చేసుకున్నామని ప్రకటించిన సైనిక ముఠా సాంటియాగోలో కర్ఫ్యూ విధించింది. కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలపై దాడిచేసి అనేక మందిని అరెస్టు చేశారు

సైన్యాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న పోరాటంలో అనేక మంది చనిపోయినట్లు వార్తలు తెలుపుతున్నాయి అయితే దీనిపై ధృవీకరణ లభించలేదు

అలెండీ ఆత్మహత్య?

తిరుగుబాటు జరిపిన సైనిక ముఠాకు లొంగిపోయేందుకు నిరాకరించిన అలెండీ ఆత్మహత్య చేసుకున్నారని ప్రెసిడెన్షియల్ సంస్థ ఎ యస్. ఏ తెలుపుతున్నది ఈ వార్తను బాన్‌లోని చిలీ రాయబార కార్యాలయం ధృవీకరించింది.

అయితే అలెండీని సైనిక ముఠా అరెస్టు చేసిందని అమెరికా వార్తాసంస్థ ఎ. పి తెలుపుతూంది

అలెండి ప్రతిఘటించే తమ నేతలో రాజకీయ ఆశ్రయాన్ని యిస్తామని మెక్సికో అధ్యక్షులు ప్రకటించారు అలెండి అనుయాయులకు కూడా రాజకీయ ఆశ్రయమిస్తామని ఆయన ప్రకటించారు

ఆత్మహత్యనేసుకున్న అలెండీ భౌతిక కాయాన్ని తాము చూశామని చిలీజర్నలిస్టులు కొంతమంది తెలియజేశారు ఒక సైనికాధికారికూడ ఆత్మ హత్య వార్తను ధృవీకరించారని ఎ యస్ పి కథనం

అలెండితోపాటు అయన సలహాదారు, మిత్రుడు, జర్నలిస్టు అగస్టో అలకర్స్ కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది

సాంటియాగోలో అయన ప్రభుత్వానికి సంబంధాలు పూర్తిగా రద్దయ్యాయి

తమ అధినాయకుడు రేడియో కేంద్రాల నుండి సైనిక ముఠా ఒక ప్రకటనచేస్తూ అధికారం పూర్తిగా తమ చేతిలో వున్నదని తెలిపింది. దేశంలోని వివిధ సంస్థలను అణచివేయడం జరగదని, కొన్ని రాజ్యాంగ సమస్యలు పరిష్కారమయిన పిదనే వాటిని పునర్దర్శించటం జరుగుతుందని ప్రకటించారు.

సోయుద్ ధనాలు అధ్యక్షభవనం లామెనెడాను స్వాధీనం చేసుకొన్నాయి. అంతకు ముందు అధ్యక్ష భవనంపై విమానాలు సైన్యాలు కాల్పులు జరిపారు.

సైన్యాలకు లొంగిపోయేందుకు నిరాకరించిన అలెండి తన అనుచరులతో సైన్యాలపై దాడిని ప్రతిపాదించి, చివరకు ఆత్మహత్య చేసుకున్నారని ఎ. యస్. పి.కి సమాచారం తెలుపుతున్నది.

సైనిక తిరుగుబాటు ఈ రోజు ఉదయం సైనిక ముఠా రేడియో ప్రకటనతోపాటు ప్రారంభమయింది. 24 గంటలలో అలెండి రాజీనామాచేయాలని సైనిక ముఠా కోరింది

అలెండి ప్రసంగం

దీనికి సమాధానంగా అలెండి రేడియో ప్రసంగం చేస్తూ తాను ఎటువంటి పరిస్థితిలోను రాజీనామా చేయనని ప్రకటించాడు

'నాకు చేతనయిన అన్ని మార్గాలద్వారా తిరుగుబాటును ప్రతిఘటిస్తాను జీవితాన్ని త్యాగం చేసైనా ప్రతిఘటిస్తాను బలం వున్న హేతువాదవ్యక్తి, న్యాయం లేని వారికి ఎదురొక గూపాతంగా వుంటుంది

సైనికదళ విమానాలు అధ్యక్షభవనంపైగా ప్రయాణం చేస్తున్నాయి" అని అలెండి ప్రకటించారు

సైనిక ముఠా సోషలిస్టుపార్టీ, కమ్యూ

[మిగతా 2 వ పేజీలో]

సోషలిస్టు దేశాలతో దౌత్య సంబంధాలు రద్దు

బ్యూనస్‌ఎయిర్స్, సెప్టెంబరు 12

'క్యూబా, యితర కమ్యూనిస్టు దేశాలతో" దౌత్య సంబంధాలను రద్దు చేసుకుంటున్నట్లు చిలీలో తిరుగుబాటు జరిపిన సైనిక ముఠా ప్రకటించింది. మిగతా దేశాలతో సంబంధాలను కొనసాగిస్తామని చిలీ రేడియో ద్వారా సైనిక ముఠా ప్రకటించింది.

కాస్ట్రో హానోయ్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో నేడు ప్రాద్దున్న ఇక్కడనుంచి ఉత్తరవియత్నాం రాజధాని హానోయ్ బయలు దేరారు.

ఆయన నిన్న సాయంత్రం న్యూఢిల్లీ వచ్చారు

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, ప్రణాళికా శాఖామంత్రి శ్రీ ఫారియా, ఇంకా అనేకమంది పార్లమెంటు సభ్యులు దౌత్యాధికారులు ఆయనకు న్యూఢిల్లీ విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పారు. కాస్ట్రో భారత రాజధానిలో సరిగ్గా 10 గంటలపాటు ఉన్నారు

ఫైడల్ కాస్ట్రో విమానంలో ఎక్కబోతూ న్యూఢిల్లీలో తమ పట్ల ప్రదర్శించిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన కలకత్తా మీదుగా హానోయ్ వెళ్ళారు

జగ్‌జీవన్‌రామ్‌తో చెన్నారెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం నాయకులు డాక్టర్ చెన్నారెడ్డి, రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను నేడు కలుసుకొని ఆంధ్రప్రదేశ్ సమస్యపై చర్చలు జరిపారు.

చర్చలు 30 నిమిషాలపాటు జరిగాయి. చర్చల అనంతరం శ్రీ రెడ్డి, యు యన్.ఐ. విలేకరితో మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితిని శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వివరించానని అన్నారు

గతరాత్రి శ్రీ రెడ్డి హోంశాఖ మంత్రితో గంటసేపు చర్చలు జరిపారు.

మధుర సంగీత భరితమైన మనోహర వర్ణ చిత్రం!



విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 13 గురువారం

చిలీ ఘటనలు

అధికారాన్ని కోల్పోయిన దోపిడీ వర్గాలు తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు ఎంతటి నీచ కుట్రలకైనా, రక్తపాతానికైనా-చివరకు అంతర్యుద్ధానికి సయితం వెనుదీయవు. ఇది విప్లవోద్యమాల చరిత్ర చాటిచెప్పిన కఠోర సత్యం.

1970 సెప్టెంబరులో చిలీలో జరిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య ఎన్నికలలో అలెండి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఇతర ప్రజాతంత్ర శక్తులతో కూడిన ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పాటుచేసి, విప్లవాత్మక సంస్కరణలు అమలుపరచ నారంభించారు. దక్షిణ అమెరికా ఖండంపై క్యూబా తరువాత చిలీ అనుభవం అపార ప్రభావాన్ని కల్గించింది. ప్రజాతంత్ర శక్తులన్నీ చిలీ విజయానికి ఉత్తేజం పొందాయి.

అలెండి విప్లవ ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే భూసంస్కరణలను అమలుజరిపింది. అమెరికా గుత్త పెట్టుబడి సంస్థల యాజమాన్యంలో వున్న రాగి గనులను జాతీయం చేసింది. బ్యాంకులు, పెద్ద ఫ్యాక్టరీలపై ప్రభుత్వ అజమాయిషీని ఏర్పాటు చేసింది. నిరుద్యోగ సమస్యతీవ్రతను తగ్గించింది. ప్రజల నిజవేతనాలను పెంచింది. విస్తృత ప్రజాసేవకు - ముఖ్యంగా కార్మికులు, విద్యార్థులు, రైతాంగం అలెండీ ప్రభుత్వం వెనుక సమీకృతులయ్యారు. సైన్యంలో అత్యధిక భాగం రాజ్యాంగంపట్ల, ప్రభుత్వంపట్ల విధేయతను ప్రకటించాయి.

దీనిని సహించలేని చిలీలోని అభివృద్ధినిరోధక శక్తులు, వారికి అండగా నిలబడిన ప్రపంచ పోలీసు దళమయిన అమెరికా సామ్రాజ్యవాదం - అలెండీ ప్రజాస్వామిక విప్లవ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి చేపట్టని ఆయుధంఅంటూలేదు.. మొదటఆర్థిక దిగ్బంధనం, తరువాత రాజకీయంగా అభివృద్ధి నిరోధక శక్తులను బక్కమొనగల్చేవరకు తీవ్రకృషి, ఆ తరువాత పార్లమెంటులో బిల్లులను ఆమోదించకుండా ప్రజాస్వామిక సంస్కరణలను విచ్ఛిన్నంచేయటం, ఆ తరువాత ఫ్యాక్టరీ యజమానులు, ట్రక్కు యజమానులచే లాకౌట్లు, సమ్మెలు ప్రకటించి అర్థిక వ్యవస్థను తారుమారుచేయటం - చివరకు సైన్యంలోని మితవాదశక్తులచే అంతర్యుద్ధాన్ని ప్రకటించి, అలెండీ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు పథకం ప్రకారం వయుఫాసిస్టుశక్తులు ప్రయత్నించుతూ వచ్చాయి. ఈ శక్తులన్నింటికీ నయాఫాసిస్టు సంస్థలయిన "పితృభూమి-ప్రజాస్వామిక సంస్థ", సైన్యంలోని మితవాదశక్తులు, బడా ఫ్యాక్టరీల యజమానులు, క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీలోని మతవాదశక్తులు నాయకత్వం వహించాయి.

ఈ సంవత్సరం జూన్ 29న జరిపిన సైనిక కుట్ర విఫలమవటంతో అభివృద్ధి నిరోధక శక్తులు బాహాటంగా అన్నిరంగాలలోను ఘోర విధ్వంస కాండకు పూనుకున్నాయి. దేశంలోని రైలు, రవాణా రోడ్లను డైనమైట్లతో పేల్చి వరఫరాను మొత్తంగా విచ్ఛిన్నం చేశారు. ఫ్యాక్టరీలలో ఉత్పత్తిలేదు.

పత్రికలు, రేడియోల ద్వారా అలెండీ వ్యతిరేక, అభాండాలతో కూడిన నీచ ప్రచారాన్ని తీవ్రం చేశారు. న్యాయస్థానాలలో హెచ్చుకునిఉన్న మితవాదశక్తులు ప్రయోగించారు. వామపక్ష రాజకీయ నాయకులపై హత్యాకాండను సాగించారు. చివరి ఆయుధంగా నయా ఫాసిస్టుశక్తులు దేశాన్ని అంతర్యుద్ధంలో ముంచాయి.

దోపిడీ వర్గాలకు ప్రజాస్వామంలో విశ్వాసం తమ అధికారానికి ముప్పులేనంతవరకే. అదే జరిగితే ఎంత దేశ ద్రోహానికైనా, ప్రజా ద్రోహానికైనా వెనుకాడరు. చిలీ నయా ఫాసిస్టు నాయకుడు పాబ్లో రోడ్రిగెజ్ టెలివిజన్ ఇంటర్వ్యూలో పలికిన మాటలు, "1976లో తిరిగి ఎన్నికలు జరగవలసి వుంది. ఆ ఎన్నికలు జరిగితే మార్క్సిజం 80 శాతం ఓట్లను పొందుతుంది. కనుక 1976కు ముందే మేం వ్యవహరించాలి." ఆ ధ్యేయంతోనే అన్ని రాజ్యాంగ సూత్రాలను కాలదన్ని అంతర్యుద్ధంలో, రక్తపాతంలో దేశాన్ని ఈ శక్తులు ముంచాయి.

వ్యవసాయదార్లకు రక్షణ: హైద్రాబాద్ సదస్సులో రిజర్వు బ్యాంక్ గవర్నర్ సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 11

వ్యవసాయాభివృద్ధి లేదా అదునికీకరణ వరకటికి పెద్ద సమస్యగా తయారైందని, వ్యవసాయ రంగానికి సంతృప్తికరమైన రుణ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లయితే అభివృద్ధి సాధ్యమని కొందరు చెపుతున్న అభిప్రాయం సరైందికాదని రిజర్వుబ్యాంక్ గవర్నర్ శ్రీ జగన్నాథన్ తెలియజేశారు.

వాణిజ్యం లేదా పరిశ్రమగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి అనువైన వాతావరణాన్ని సృష్టించుకోవాలని అన్నారు.

రైతులు సాగుచేస్తున్న భూమిపై కౌలు వ్యవధికి సంబంధించి రక్షణ వుండకపోవటం వ్యవసాయాభివృద్ధికి అవరోధమని అన్నారు.

"అగ్రికల్చరల్ బ్యాంకింగ్" అను అంశంపై ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సును ఆయన నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ పై వివరాలు తెలియజేశారు. ఈ సదస్సును ఐ. రా. స. ఆహార వ్యవసాయసంస్థ, భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్‌లు కలసి ఏర్పాటుచేశాయి. సదస్సుకు హాజరైనవారిలో 14 ఆఫ్రికా దేశాల నుంచి వచ్చిన బ్యాంకర్లు, రైతు ప్రతినిధులున్నారు.

పేదలకు శాశ్వతం చేకూరేలా దున్నేవారికే భూమిపై హక్కును కల్పించటానికి, దోపిడీ అరికట్టటానికి వీలుగా భూసంస్కరణలను అమలుపరచాలని అన్నారు.

అధిక రాబడిని, విత్తనాలను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ తత్వత్తిని పెంచవచ్చునని అన్నారు. ఎరువులను అధికంగా వాడాలని, క్రిమి సంహారక మందులను సరైన పద్ధతులలో పరిమాణంలోనే వినియోగించాలని అన్నారు.

అన్నిటికంటే ముఖ్యంగా రైతుకు గిట్టుబాటైన ధరను పెట్టటం చూడటం అవసరమని అన్నారు.

రైలు పట్టాలపై యువకుని శవం

మంగళగిరి, సెప్టెంబరు 11

మంగళగిరి రామానందం దండిగల్ వద్ద రైలు పట్టాలపై నేడు ఒక యువకుని శవం కనుగొనబడింది.

అర్థాకలితో విద్యార్థినుల మృతి

బెంగుళూరు, సెప్టెంబరు 12

మైసూరులోని బాలికల సర్కిల్ స్కూల్-అనుబంధించిన ముగ్గురు విద్యార్థినులు ఇటీవల అకాల మృత్యువు పాలయ్యారని మైసూరు సమాజసంక్షేమమంత్రి శ్రీ మల్లికార్జునస్వామి నేడు శాసనసభలో చెప్పారు.

అమ్మాయిల బోర్డింగులో మొత్తం 50 మంది బాలికలు వుండున్నారని, అందులో ఇద్దరు క్షయవ్యాధికి గురై మరో బాలిక పౌష్టికాహార లోపంతోనే మరణించిందని మంత్రి తెలిపారు. సాధారణ తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

స్కూలు బోర్డింగులోనైతే అన్నం లాంటి లోగానుకు గురై క్రుంగి కృశించి ఆ బాలికలు మరణించారని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శను మంత్రి తోసి పుచ్చారు.

కొన్నిఅవకతవకలు జరిగినమాటనుస్కూలు సూపరింటెండెంటు (మహిళ) సస్పెండ్ చేసి ఆ విషయమై దర్యాప్తుకు ఉత్తర్వు తీర్మానం జరిగిందని తెలిపారు.

గర్భందాల్చిన అవివాహిత

గుంటూరు, సెప్టెంబరు 12

గుంటూరులోని మహిళా సంక్షేమ భవనం సూపరింటెండెంటు ఇంట్లో పనిచేసే 18 ఏళ్ళ అవివాహిత ఇటీవల గర్భవతి అయినమాటనిజమే అని మంత్రి ఒప్పుకున్నారు.

మహిళా సూపరింటెండెంటు నివాస గృహంలో ఆ అవివాహిత పనిచేస్తున్నది. ఆ మహిళా సూపరింటెండెంటు భర్తవల్ల తనకు గర్భం వచ్చిందని ఆ యువతి చెప్పిందనట్లు మంత్రి శాసనసభలో చెప్పారు. సూపరింటెండెంట్ భర్త కూడా ప్రభుత్వ ఉద్యోగేనట.

పోలీసు కస్టడీలో యువకుని మృతి

విచారణకు మైసూరు ముఖ్యమంత్రి హామీ

బెంగుళూరు, సెప్టెంబరు 11

బెంగుళూరులోని హనుమంతనగర పోలీసు స్టేషనులో ఇరిగిన 21 సంవత్సరాల యువకుని మరణంపై విస్తృతమైన విచారణ జరిపిస్తామని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ శాసనసభలో హామీ యిచ్చారు.

ఆ పోలీసుస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ని యిప్పటికే సస్పెండు చెయ్యటం జరిగిందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం నియమించబడిన సబ్-డివిజనల్ మేజిస్ట్రేటుపై కొన్ని ఆరోపణలు వచ్చిన దృష్ట్యా, మరొకరిచేత విచారణ జరిపిస్తామని ఆయన చెప్పారు.

ఆ యువకుడు ఎలా చచ్చిపోయినదీ నిజానిజాలను బయట పెట్టాలని ప్రభుత్వం గట్టిగా వాంఛిస్తోందని అయన అన్నారు.

ఏ అధికారినీ రక్షించేయత్నం ప్రభుత్వం ప్రయత్నించబోదని అన్నారు. ఎవరైనా పోలీసు అధికారి నేరస్తుడని తేలితే, అతణ్ణి శిక్షిస్తామని అన్నారు.

సెప్టెంబరు 26 నుంచి పాఠశాలలకు సెలవులు

నవంబరులో ఎస్. ఎస్. సి. పరీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 11

విద్యాశాఖలోని విద్యా సంస్థలన్నింటికి సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 7 వరకు మిడ్‌టర్మ్ సెలవులు ప్రకటించారు.

క్రైస్తవుల యాజమాన్యం క్రింద ఉన్న పాఠశాలలకు మాత్రం డిసెంబరు 29 నుంచి 1974 జనవరి 1 వరకు "లాంగ్‌టర్మ్" సెలవులు ఉంటాయి. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలకు 1974 జనవరి 7 నుంచి జనవరి 18 వరకు సెలవులు ఉంటాయి.

సేవలు సెలవులు 1974 ఏప్రిల్ 24 నుంచి జూన్ వరకు ఉంటాయి.

ఎస్. ఎస్. సి. పరీక్ష తప్పిన అభ్యర్థులకు, పాఠశాల చదువు కాకుండా పరీక్షకు కూర్చునే ప్రయివేటు అభ్యర్థులకు 1973 నవంబరులో పరీక్షలు నిర్వహిస్తారని పరీక్షల డిప్యూటీ కమిషనర్ నేడు ప్రకటించారు.

ఈ అభ్యర్థులు జరిమానా లేకుండా పరీక్ష ఫీజు చెల్లించటానికి అక్టోబరు గడువు సెప్టెంబరు 20 వ తేదీఅని ఆప్రకటనలో తెలిపారు.

బంగాదేశ్ నుంచి ఈజిప్టుచే ముడి జనుము కొనుగోలు

ఒప్పందంపై సంతకాలు

ఢాకా, సెప్టెంబరు 11

బంగ్లాదేశ్ నుంచి ముడి జనుము కొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందంపై బంగ్లాదేశ్ - ఈజిప్టు నేడు సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం ప్రకారం 12,08,442 పౌండ్స్‌టెర్లింగ్‌ల విలువచేసే 82,440టన్నుల ముడి జూట్‌ను ఈజిప్టు కొనుగోలు చేస్తుంది.

ఈజిప్టు వాణిజ్య ప్రతినిధి, బంగ్లాదేశ్ జూట్ కార్పొరేషన్ ప్రతినిధి సంతకాలు చేశారు.

నందిగామ వద్ద ఆర్. టి. సి. బస్సుల ఢీ

25 మందికి గాయాలు

విజయవాడ, సెప్టెంబరు 11

విజయవాడ - హైదరాబాద్ ఆర్. టి. సి. బస్సు, హైదరాబాద్ - విజయవాడ ఆర్. టి. సి. బస్సులు నేటి సాయంత్రం నందిగామవద్ద ఢీ కొన్నాయి.

25 మంది ప్రయాణీకులకు గాయాలు తగలగా నందిగామ ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్చారు.

సెప్టెంబర్ 27 ఘెరావ్ జయప్రదం చేయండి

హైదరాబాదు, సెప్టెంబరు 12

సెప్టెంబరు 27 వ తేదీన హైదరాబాదు జయప్రదంచేసి, విజయం సాధించేవరకు పోరాటాన్ని కొనసాగించవలసిందిగా ప్రజలకు ప్రజా సంఘాలకు, అన్ని జాతీయ, ప్రజాతంత్ర శక్తులకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం తీసుకోవలసిన విధానాన్ని విడిచిపెట్టి, ప్రజలకు తిండిపెట్టే బాధ్యతను ఆమోదించేందుకు ఒత్తిడితీసుకు వచ్చేందుకై సెప్టెంబరు 27 వ తేదీన దేశవ్యాపితంగా రాష్ట్ర రాజధానులలోను, జిల్లా కేంద్రాలలోను ప్రభుత్వ ఆఫీసులను ఘెరావ్ చెయ్యవలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి యిచ్చిన పిలుపును కార్యవర్గం యీ సందర్భంగా పేర్కొంది.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం హైదరాబాదులో యీ నెల 7, 8 తేదీలలో సమావేశమై, ఆహార పరిస్థితి, ప్రజలఆందోళన, ప్రభుత్వ విధానాలపైన, భవిష్యత్తు కర్తవ్యాలపైన సమీక్ష జరిపింది.

కార్యవర్గం యీ క్రింది ప్రకటననునేడు పత్రికలకు విడుదల చేసింది.

1973 ఆగస్టు 24 వ తేదీ బంద్‌పిలుపును విజయవంతం చేసినందుకు కార్యవర్గం ప్రజానీకాన్ని అభినందించింది. కార్మికవర్గం పార్శ్వత్రిక సమ్మె జరిపింది. విద్యార్థులు కాలేజీలకు గైర్హాజరయ్యారు. రాష్ట్రం, దుకాణాలు మూసివేయబడ్డాయి.

ప్రభుత్వం అనుసరించే బూర్జువా అనుకూల విధానాల పర్యవసానంగా పెరిగిపోయిన అధికధరలకువ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర వ్యాపితంగా నిరసన తెలిపారు.

గుంటూరు, విజయవాడలలో వలే వాయకులను, కార్యకర్తలను అరెస్టుచేసే పైశాచిని ప్రభుత్వం చేపట్టింది.

ప్రజలను పరిహసించేందుకా అన్నట్లు, ప్రభుత్వం లోగడ నిర్ణయించిన 75 శాతం కాకుండా 33½ శాతం మాత్రమే మిల్లర్ల వద్దగల ప్రతిదీనిలవనుండి సేకరించేందుకై నిర్ణయించడంవల్ల మిల్లర్లవద్ద విపరీతమైన నిరసనలు వాటి యిష్టానుసారం అమ్ముకొనాలనికి ఆనుమతించబడకలాయి. ఇప్పుడు మిల్లర్లు దరలను నిర్ణయించ గలిగిన స్థితి, వారి దయాదాక్షిణ్యాలపై ప్రజలు ఆధారపడి వుండవలసిన స్థితిని సృష్టించి పెట్టింది.

లోటుదేశాల్లో పట్టణాలు, లోటు ప్రాంతాల ప్రజలతో నాళ్ళ వ్యవసాయ కార్మికులు, పేద రైతులకు ప్రభుత్వం ఆహారం అందించాలి. మిగులు ప్రాంతాల్లో బూస్వాములు, మిల్లర్ల దగ్గర తగినన్ని ధాన్యం నిల్వ లున్నాయన్న విషయం అందరికీ తెలిసిందే.

ప్రభుత్వం స్వారీనం చేసుకోవలసిందిపోయి నేడు మిల్లర్లకు, బూస్వాములకు పిలిచినే వదిలెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రభుత్వం నిస్సహాయస్థితిలో పడుతుంది. ఇప్పుడున్న అవకతవక చోరడిపోలు గానీ ఇటీవల ఆందోళనలో హామీఇచ్చిన శాశ్వత ప్రవేశపెట్టాలి.

గుంటూరు, విజయవాడలలో మాదిరిగా దమనకాండ అరెస్టులకు స్వస్తి చెప్పేందుకై ప్రభుత్వంపై వత్తిడి తేవాలి. ఆందోళన సంఘర్షణలు జరుపుచున్న కేసులన్నీ తక్షణ సంహరించాలి.

ఆహార ముఖ్యులు, టోకు వ్యాపారులు, మిల్లర్లు కలిసి అలు ఉత్పత్తిదారుల్ని, ఇతర వినియోగదారుల్ని పీల్చి పిప్పిచేస్తున్నారు. వారి జీవితాన్ని దుర్భరం చేస్తున్నారు.

ఆందోళనను, పోరాటాన్ని తెలంగాణ కార్యక్రమాన్ని కొనసాగించి, గ్రామాలకు విస్తరించాలని కమ్యూనిస్టుపార్టీ పిలుపునిస్తోంది.

చిలీ ఘటనలు

(1 వ పేజీ తరువాయి)

నిస్సహాయుడైన అధ్యక్షుడు ఎలెండీ రాజీనామా కోరాడని వారు తెలిపారు.

చిలీ పార్లమెంటు సభ్యుడు అర్థిక, సామాజిక పురోగతితో ఎటువంటి ప్రాథమిక మార్పులు చేయటం జరగదని వారు ప్రకటించారు.

అధ్యక్షుడు అలెండీ రాజీనామా చేయకుండా సైనిక ముఠా విరుచుకుపడినదని ప్రకటనలో తెలియచేశారు. అంతకు ముందు అలెండీని అరెస్టు చేసినట్లు ప్రకటించారు.

మొత్తం దేశం పైన్యం ఆధీనంలోవున్నదని వారు తెలిపారు.

కాంటియాగోలో, వాల్‌పరాయిసో, సకేనా, కడితర నగరాలలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలను సోదా జరిపినట్లు సైనిక దళాల రేడియో ప్రసారం చేసింది.

టాస్ వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 11

చిలీలో న్యాయసమ్మతమైన ప్రజా ప్రభుత్వంపై అభివృద్ధి నిరోధక సైనిక తిరుగుబాటు జరిగినదని రేడియట్ వార్తాసంస్థ టాస్ నేడు తెలియ జేసింది.

అధ్యక్షుడు అలెండీ రాజీనామాను తిరుగుబాటుదారు డిమాండ్ చేశారని, అంతే ప్రజా ప్రభుత్వాన్ని కాపాడటానికి ఎంతటి త్యాగానికైనా సంసిద్ధంగా ఉన్నానని అలెండీ ప్రకటించినట్లు టాస్ తెలిపింది.

వైట్ హౌస్ మౌనం

వాషింగ్టన్, సెప్టెంబరు 11

చిలీలో తిరుగుబాటుపై అమెరికా ప్రభుత్వం నేడు ఎలాంటి వ్యాఖ్యచేయలేదు. పరిస్థితులను బాగు అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు.

ప్రపంచయుద్ధ ప్రమాదం

చౌ-ఎన్-లై ప్రసంగం

హాంకాంగ్, సెప్టెంబరు 12

మరో ప్రపంచయుద్ధ ప్రమాద అవకాశాలు యింకా వున్నాయని, తనను తాను రక్షించుకునేందుకు అవసరమయిన ఏర్పాట్లను చైనా చేసుకున్నదని ప్రధానమంత్రి చౌ-ఎన్-లై అన్నారు.

ప్రాన్స్ అధ్యక్షుడు జార్జి పాంపిడో గౌరవార్థం పెకింగ్‌లో నిన్నరాత్రి విందు సందర్భంగా మాట్లాడుతూ "ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి స్వభావం ప్రశాంతికాదు. ప్రతిచోట గందరగోళం" అన్నారు.

"యుద్ధ ప్రమాదం యింకా వున్నది. ఉద్రిక్తతల సడలింపు క్రమక్రమమయినది. దురాక్రమణ యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాటం సాగుతున్నది. యుద్ధానికి సన్నద్ధమయ్యేందుకు చైనా ప్రజలు లోతైన కందకాలు తవ్వుతున్నారు. ఫిరాయింపు ప్రతి చోట సర్వ సాధారణమైపోతున్నది."

"కందకాలను రక్షణ కొరకు తవ్వుతున్నాం. యుద్ధానికి వ్యతిరేకంగా సన్నద్ధ మవుతున్నాం, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ధాన్యం నిల్వలు చేయటం జరుగుతున్నది" అని చౌ-ఎన్-లై పేర్కొన్నారని నేడు చైనా వార్తాసంస్థ తెలిపింది.

కొద్దిమంది, ఇతర సామ్రాజ్యవాదులు కార్మిక దేశాలకు వ్యతిరేకంగా కుట్రలు, దురాక్రమణలు జరుపుతూన్నారని చౌ-ఎన్-లై ఎత్తిచూపారు.

ఢిల్లీలో చర్చలు

రాష్ట్ర సమస్యపై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

అంధ్రప్రదేశ్‌లో మూర్చిల సమస్య పరిష్కారం విషయంలో ఏకగ్రీవ అభిప్రాయాన్ని సాధించే నిమిత్తం సాగుతున్న ప్రయత్నాలను నేడు పునః ప్రారంభించారు.

ప్రత్యేక తెలంగాణా కొరకైన పోరాటం అధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డితో కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ 45 నిముషాలపాటు చర్చలు జరిపారు.

కేంద్ర నాయకులు-రాష్ట్ర నాయకులమధ్య చర్చలు కొద్దిరోజులపాటు కొనసాగే అవకాశం ఉన్నది.

శ్రీయుతులు పి. వి. నరసింహారావు, జె. చొక్కారావు, టి. అంజయ్యలు ప్రస్తుతం యిక్కడే ఉన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నాయకులు రేపు యిక్కడకు రావున్నారు.

రెసిడెంట్ డాక్టర్ల సమ్మె విరమణ

బొంబాయి, సెప్టెంబరు 11

గత 28 రోజులుగా సాగుతున్న మహారాష్ట్ర రెసిడెంట్ డాక్టర్ల సమ్మెను నేటిరాత్రి విరమించారు.

మహారాష్ట్ర రెసిడెంట్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి దాదాపు మూడుగంటలపాటు చర్చలుజరిపిన అనంతరం సమ్మెను విరమించారు.

విజయవాడ రైల్వే సిబ్బంది సమ్మె

విజయవాడ, సెప్టెంబరు 12

సికింద్రాబాద్ డివిజన్ ఉద్యోగుల అందోళనకు సానుభూతిగా విజయవాడ డివిజన్ కార్యాలయ ఉద్యోగులు నేటికక్కడ నిరవధిక సమ్మె ప్రారంభించారు.

సికింద్రాబాదులో ఒక ఉద్యోగిపై రైల్వే భద్రతా దళం కాల్పిన బుల్ చేలు చేసుకున్నందుకు నిరసనగా సికింద్రాబాదు డివిజన్‌లో ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు.

డివిజన్ కార్యాలయ ఉద్యోగులలో 90 శాతం మంది నేడు సమ్మెలో పాల్గొన్నారు.

కార్యాలయాలకు వెళ్ళవద్దని కోరుతున్న 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

జిల్లా యస్. పి. శ్రీ హెచ్. జి. దొర. సికింద్రాబాద్ శ్రీ జెన్నీలు కార్యాలయం వద్దకు వెళ్ళి పరిస్థితిని గమనించారు.

వివిధ యూనియన్లకు చెందిన ఉద్యోగులు నేటి సమ్మె పాల్గొన్నారు.

డివిజనల్ సూపరింటెండెంట్‌తో సహా అన్నశాఖాధికారు లెవ్వరూ ప్రస్తుతం విజయవాడలో లేరు.

కాశ్మీర్ ప్రజలు ఒంటరిగా వుండజాలరు

—షేక్ అబ్దుల్లా

శ్రీనగర్, సెప్టెంబరు 11

భారత్ శీఘ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో కాశ్మీర్ ప్రజలు ఒంటరిగా వుండజాలరని షేక్ అబ్దుల్లా చెప్పారు.

ఇక్కడకు సమీపంలో వున్న అనంతనాగ్‌లో అంజుమాన్ అవ్లిక్ ఇస్లామ్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పిన్న పై విధంగా అన్నారు.

తీవ్రమైన అపనీతి, బ్లాక్ మార్కెటింగ్‌ల ఎలిమే ప్రస్తుత అర్థిక ఇబ్బందులు అని ఆయనన్నారు. ఈ సంక్షోభాన్ని అరికట్టగలిగేందుకు మనం భారతీయ సోదరులు పడాలి. లేకుండే కాశ్మీర్ ప్రజలుకూడా ఇబ్బందులను గురవుతారు అని ఆయన తెలిపారు.

దాదాపు మనం గడాయంచేయాలంటే, గత 40 సంవత్సరాలుగా వున్నమనసమస్యలు పరిష్కరించినట్లు కాదు. ప్రస్తుత ప్రభుత్వ విధానం మారింది. మనసమస్యల పరిష్కారానికి కొన్ని అపోహలుఅర్థంలేని నిరీక్షణలు అని ఆయనన్నారు.

కప్పు నూనె

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

కప్పు మృదు దేహం నుండి నూనెను తయారు చేయవచ్చునని మద్రాసులోని కేంద్ర పట్టు పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ఇప్పటివరకు కప్పుకాళ్ళను మాత్రమే ఎగుమతి చేసేవారు.

కప్పు మృదుదేహంనుండి తయారుచేసే నూనె చాలా నాణ్యమైనదని శాస్త్రజ్ఞులు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా చర్మాలను శుద్ధిచేయటానికి వినియోగిస్తున్న చేప నూనె కంటే ఇది చాలా మంచిదని తెలిపారు. చర్మాలను శుద్ధి చేయటానికి చేప నూనె బదులు ఈ కప్ప నూనెను ఉపయోగించవచ్చునని తెలిపారు.

చేపనూనెతో శుద్ధిచేసిన చర్మపు వస్తువులు వాసనగా వుంటాయి. అయితే కప్ప నూనెతో శుద్ధిచేసే చర్మపు వస్తువులకు ఎలాంటి వాసన వుండదు.

కప్ప నూనెద్వారా విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చునని శాస్త్రజ్ఞులు తెలిపారు.

భారత దేశం సంవత్సరానికి 2200 టన్నుల కప్ప కాళ్ళను ఎగుమతి చేస్తున్నది. మిగతా 10 టన్నుల మృత దేహాలను వృథాగా పారలోయడం జరుగుతున్నది.

కప్ప చర్మంతో "ప్యాన్సీవస్తువులను" తయారుచేయవచ్చునని శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలలో కనుగొన్నారు.

పలుప్రాంతాల్లో విఫహశాఖ సిబ్బంది దాడులు

హైదరాబాద్, సెప్టెంబరు 11

కడపజిల్లా పులివెందుల తాలూకామండి సైదాపూర్‌లోని రెండు రేకర్లకు 150 బస్తాల రాగులను దొంగ రవాణా చేస్తున్న రెండు లారీలను రోడ్డుపంగడ దొడ్డుమీద విఫహశాఖ సిబ్బంది ఈ నెల 9 వ తేదీన పట్టివేశారు.

పట్టుకోబడిన ఆహారధాన్యాలు, లారీలు విలువ లక్ష 12 వేలు వుంటుంది. ఈ సందర్భంగా రెండు లారీల డ్రైవర్లు, క్లీనర్లు, యజమానులతోసహా 11 మందిని అరెస్టుచేసి వారిపై కేసు నమోదుచేశారు.

జాదేపల్లి గూడెంలోని జయమాతా రైస్ అండ్ ఆయిల్ మిల్లుపై విఫహశాఖ సిబ్బంది యీ నెల 7 వ తేదీన అకస్మిక దాడి జరిపి 1981 క్వింటాళ్ళ వరిధాన్యాన్ని, 1688 క్వింటాళ్ళ బియ్యాన్ని, 288 క్వింటాళ్ళ మాకలను, 108 క్వింటాళ్ళ రవ్వను స్వాధీనపరచుకున్నారు. వీటి విలువ రు. 3.55 లక్షలు వుంటుంది. ఈ సందర్భంగా ఒక వ్యక్తిని అరెస్టుచేసి కేసు నమోదుచేశారు.

నెల్లూరులోని శ్రీనివాస ఫెర్టిలైజర్స్‌కు చెందిన గోదాంపై ఈ నెల 7 వ తేదీన విఫహశాఖ అధికారులు దాడిచేసి రు. 22500 విలువగల 380 బస్తాల ఎరువులను పట్టివేశారు. ఈ సంస్థ మేనేజింగ్ పార్టనర్‌ను అరెస్టుచేసి కేసు నమోదు చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా పాంకొల్లులో ఒక బియ్యం టోకు వ్యాపారి పావుపై నిఘాశాఖ సిబ్బంది ఈ నెల 8 వ తేదీ దాడి చేసి రు 6 లక్షల విలువగల 2848 క్వింటాళ్ళ వరి ధాన్యాన్ని, 3059 క్వింటాళ్ళ బియ్యాన్ని, 1240 క్వింటాళ్ళ మాకను పట్టివేశారు. ఈ పావు మేనేజింగ్ పార్టనర్‌ను అరెస్టుచేసి, కేసు నమోదు చేశారు.

గుజరాత్‌లో పోలీసు కాల్పులు

ఇద్దరి మృతి

అహమ్మదాబాద్, సెప్టెంబరు 11

సబర్‌కాంతజిల్లామెహసానాలో నేడుపోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

ప్రజలు దహనకాండకు దిగి, పోలీసులపై రాళ్ళు విసరటం ప్రారంభించటంతో కాల్పులు జరిపినట్లు పోలీసులు అధికారులు తెలిపారు.

పట్టణంలో 40 గంటలపాటు కర్ఫ్యూ విధించినట్లు యిక్కడి కందిన సమాచారం తెలుపుతుంది.

పరిస్థితి 24 పాయింటు తగులబెట్టబడ్డాయని పోలీసులు చెప్పారు.

దక్షిణమధ్య రైల్వే కార్మిక అందోళన విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 12

దక్షిణ మధ్య రైల్వే కార్మికుల ఆందోళన నేడు 4.30 గంటలకు విరమించబడింది.

జి. ఆర్. పి. ఎస్. యిన్‌స్పెక్టర్, అధ్యక్షులు మధ్య చర్చలు సఫలంగా అందోళన విరమించారు.

సాధ్యమైనంత త్వరలో రైలు ప్రయాణాలు పునరుద్ధరించగలమని అధికారులు చెప్పారు. గత మూడురోజులుగా ప్రజలకు కలిగిన ఇబ్బందులకు విచారం వెలిబుచ్చారు.

తేరళ ఆర్. టి. సి. ఉద్యోగులసమస్యపై సంధాన కమిటీ చర్చ

తిరువనంతపురం, సెప్టెంబరు 11

కేరళ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగులు కొనసాగిస్తున్న సమ్మె పర్యవసానంగా ఏర్పడిన పరిస్థితిపై కేరళ పాలక పార్టీల సంధాన కమిటీ నేటి ఉదయం సుమారు 3 గంటలపాటు చర్చలు జరిపింది. చర్చలు యింకా పూర్తికాలేదు.

సంధాన కమిటీ కన్వీనరు, కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ సాయంత్రం కూడా చర్చలు జరుగుతాయని పత్రికల వారితో చెప్పారు.

కొంచెం సర్దుబాటు జరిగినా మిగతా సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు.

ఆదివారం ఉదయం ఆర్థిక మంత్రి శ్రీ కె. కరుణాకరన్ కూడా చర్చలు జరిపారు.

సాధ్యమైనంత త్వరలో రైలు ప్రయాణాలు పునరుద్ధరించగలమని అధికారులు చెప్పారు. గత మూడురోజులుగా ప్రజలకు కలిగిన ఇబ్బందులకు విచారం వెలిబుచ్చారు.

వర్ధమాన దేశాలపై ఆంక్షలు తొలగించాలి

ఛటోపాధ్యాయ విజ్ఞప్తి

టోక్యో, సెప్టెంబరు 12

అసమానతలకు స్వస్తి చెప్పేందుకు, పెరుగుతున్న ప్రప

పూర్తి రంగులచిత్రం 'దాక్టరుబాబు'లో జి. వరలక్ష్మి, గుమ్మడి

సంసారం - సాగరం

ప్రేమలవస్తక చిత్రం "కాలా - మనమడు" సాధించిన అఖండ విజయం అందించిన ప్రోత్సాహ ప్రోత్సాహాలతో ప్రకాష్ ఆర్ట్ ప్రొడక్షన్ నిర్మాత శ్రీ శ. రాఘవ "సంసారం - సాగరం" అనే చిత్రాన్ని కరమేగంగా విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం మొదటి షెడ్యూలులోనే తొమ్మిది రీళ్ళు పూర్తి అయింది.

తొలిచిత్రంలోనే అగ్రశ్రేణి దర్శకుల జాబితాలోకి చేరుకున్న యువదర్శకులు శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కాలూకు మూటింగ్ ఇంతవరకు సత్యనారాయణ విల్లా - గుమ్మడి స్టూడియో - శేషగిరిరావు ఇంటి పెట్లలో షూటింగ్ పూర్తి అయింది. ఆగస్టు - సెప్టెంబరు నెలలో షూటింగ్ కార్యక్రమాన్ని పూర్తిచేసి అక్టోబరు నాటికి చిత్రాన్ని విడుదల చెయ్యాలని నిర్మాతల ఆశయం.

గుమ్మడి, ఎమ్. వి. రంగారావు, సత్యనారాయణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, కొమ్మినేని శేషగిరిరావు, జయంతి, రమాప్రభ, శుభ, జేబీ రాణి. ప్రధాన భూమికలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలను దాసరి నారాయణరావు నిర్వహిస్తున్నారు. ఛాయాగ్రహణం: శ్రీ. కళ: బాలి. రంగరావు, కూర్పు: బాబు, విడుదల: తారకరామ.

లోకం చుట్టిన వీరుడు

సెప్టెంబర్ 14 విడుదల

ప్రముఖ తమిళనటుడు యం. జి. రామచంద్రన్ స్వయంగా దైవ్ర్తత్వ చేయడమేగాక తానే హీరోగా నటించిన ఈస్ట్‌మన్ కలర్ చిత్రమిది. రాజశ్రీ పిక్చర్స్ సమర్పించు ఈ చిత్రంలోనిం జి ఆర్‌తోపాటు నాగేష్, మంజుల ముఖ్యమైన పాత్రలు దరించారు. సింగపూర్, థాయిలాండ్, హాంగ్‌కాంగ్‌లలోని సుందర దృశ్యాలు ఇస్టాన్‌లో ఎక్స్‌పో 70 ఎక్స్‌టెన్షన్ దృశ్యాలు కలిపి యీ చిత్రాన్ని ఈ నెల 14న ఆంధ్రలోరాజశ్రీ వారు విడుదల చేస్తున్నారు.



'మాయదారి మల్లిగాడు' చిత్రంలో కృష్ణ

భానుమతి, ఎన్. టి. ఆర్. లతో

భరణి కంబైన్స్ తొలిచిత్రం

చాలా తక్కువని చిత్రాలకు దర్శకత్వం వహించి దర్శకురాలుగా పేరొందిన శ్రీమతి భానుమతి రామకృష్ణ దర్శకత్వంలో భరణికంబైన్స్ తొలిచిత్రం షూటింగ్ ప్రారంభమైంది.

ప్రేక్షకలోకంలో గొప్ప సంచలనం తెచ్చిన "నివాహబంధం" చిత్రం తర్వాత చాలకాలానికి తిరిగి నటరత్న పద్మశ్రీ ఎన్. టి రామారావు, మహానటి పద్మశ్రీ భానుమతిగార్లు జంటగా నటించడం. ఈ చిత్రంలో గొప్ప విశేషం.

భరణి స్టూడియోస్‌లో ఆగస్టు 31 నుండి రెండురోజులు జరిగిన షూటింగ్‌లో పద్మశ్రీ ఎన్. టి. రామారావు, పద్మనాభం, నాగభూషణం హరాపెంకటేశ్వరరావులపై కొన్ని సన్నివేశాలను క్రీకరించారు.

"వందనము రమానందన"

త్యాగరాజ కృతిని మధురగాయని పద్మశ్రీ భానుమతి పాడగా ఇటీవల రికార్డింగ్ చేశారు. దీనిని పద్మశ్రీ భానుమతి, ఎన్. టి. రామారావు గార్లపై చిత్రీకరిస్తారు. మళ్ళీ షూటింగు సెప్టెంబరు 13, 14, 15, 20నుండి31 వరకునిర్విరామంగాజరుగుతుంది.

తక్కిని ఇతివృత్తంగల ఈ కుటుంబ గాథ చిత్రంలో తారాగణం: పద్మశ్రీ భానుమతి, పద్మశ్రీ ఎన్. టి. రామారావు, గుమ్మడి, పద్మనాభం, చంద్రమోహన్ జయసుధ, మాడా వెంకటేశ్వరరావు, రావి కొండలరావు, రాధాకుమారి మొదలగువారు, తెలుగు చిత్రసీమకు నూతనంగా శ్రీకాంత్‌ను యీ చిత్రంలో పరిచయం చేస్తున్నారు.

సాంకేతికవర్గం: స్క్రీన్ ప్లే, దర్శకత్వం - పద్మశ్రీ భానుమతి రామకృష్ణ, పాటలు - దాశరథి, సి. నారాయణరెడ్డి, మాటలు - డి. వి. నరసరాజు, సంగీతం - భానుమతి రామకృష్ణ, ఛాయ - లక్ష్మణ్‌గోరె, కళ - రాజేంద్రకుమార్. కూర్పు - టి. సుందరం, అడిషనల్ డైరెక్టర్ - వి. వెంకట్రామన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ - సి. వెంకటరత్నం. విడుదల-ఫార్టా ఫిల్మ్స్

అన్ హెూలీ

ఈ నెల 14 న విడుదల

భారత అవార్డు గ్రహీత సంగీత కుమార్, లీనా, చందావర్కర్, పద్మాఅన్నా కామినీ కౌశల్, మన్‌మోహన్, బిందు, సత్యేంద్ర కప్పూ, బిల్వన్ మున్నగువారితో కింగ్ ప్రొడక్షన్స్‌వారు రవి చాంద్ స్టూడియోస్ నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం 'అన్ హెూలీ' ఈనెల 14న విజయవాడ మేనక (ఎ.సి.)లోను, ఆంధ్రలోని యితర కేంద్రాలలోను పెక్రెటీ పిక్చర్స్ ద్వారా విడుదలకొనున్నది.

అమీర్, గరీబ్

శ్రీరామమూర్తి, దేవానంద్, ప్రేమనాథ్, మెహమూద్ జానియర్‌లు ప్రధాన భూమికలు నిర్వహించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం 'అమీర్ గరీబ్' అక్టోబరు 5న విడుదల కానున్నది. ఆనంద్ బక్షీ రచించిన పాటలకు సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి దర్శకత్వం బాధ్యతలను దాసరి నారాయణరావు నిర్వహిస్తున్నారు. ఛాయాగ్రహణం: కన్నప్ప. కళ: బాలి. రంగారావు, కూర్పు: బాబు, విడుదల: తారకరామ.

'నిజరూపాలు'లో ఒక సన్నివేశం

ఇదా లోకం

మానవ మేధస్సు విశ్వాంతరాళాలలో విహారం చేస్తున్న ఈ రోజున స్వార్థం రాకెట్లు చేరలేని ఎత్తులను ఎగురుతూ వుంది. తడిగుడ్డలతో గొంతులు కోసే మేకవన్నె పులులూ, మెత్తని కత్తితో పీకలు కత్తిరించే గోముబ్యాబూబాల మాయకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. మంచిని మొదలంటా నరికేస్తున్నాయి. ఇవన్నీ చూస్తూ వుంటే "ఇదా లోకం" అనిపిందకమానదు.

లోకం పోకడని - మానవ సమాజంలోని వింత వికృత మనస్తత్వాలను చిత్రించే యితివృత్తం అవారంగా సమర్థచిత్ర పతాకం క్రింద నిర్మాతలు వి. ఆర్. యాచేంద్ర, పి. శశిలేరావు, ప్రముఖ దర్శకులు శ్రీ కె. యస్. ప్రకాశరావు దర్శకత్వంలోనిర్మిస్తున్న 'ఇదా లోకం' చిత్రం విడుదలకుముస్తాబైంది.

త్వరలో లక్ష్మీపిలిం స్ ద్వారా విడుదల కానున్న ఈ చిత్రంలో శోభన్ బాబు, నాగభూషణం, చంద్రమోహన్, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు, పి. వెంకటేశ్వరరావు కాంచన, అరతి, సుమ మొదలైనవారు ముఖ్యపాత్రికలు నిర్వహించారు.

కథ - నిర్వహణ: చక్రపాణి, సంభాషణలు: అప్పిస్సు, కెమేరా: సుబ్బారావు, కూర్పు: అంకిరెడ్డి, కళ: తుమరవల్లి, నాగేశ్వరరావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: తులసిరావు.

'చిత్రాలయం' చిత్రం

చాలా కాలం తర్వాత ప్రముఖ దర్శక నిర్మాత శ్రీధర్ చిత్రాలయ విశ్వర్స్ పతాకంక్రింద తెలుగులో ఒక చిత్రం అరంభించారు.

ఈ చిత్రానికి సంబంధించి ఈ నెల 6వ తేదీన ఏ.వీ.యం. స్టూడియోలో "రావయ్యా వన్నెరాజా, చంద్రుని చిన్నవాడా" అనే పాట ఎస్. ఆర్. ఈశ్వరి పాడగా ఎం. ఎస్. విశ్వనాథం సంగీత సారథ్యంలో సౌండ్ ఇంజనీరు జె. జె. మాణిక్యం రికార్డుచేశారు.

ఈ చిత్రం షూటింగ్ ఈనెల 8వ తేదీ నుండి ఏ. - యం. లో ప్రారంభమైంది.

తుర్పుపకళ కవానాయకగా, 'నాగమల్లి' అన్నపూర్ణ చిత్రంలో కథా నాయకుడుగా నటించిన శ్రీధర్ కథా నాయకుడుగా నటిస్తున్నారు.

మాటలు: చమిరిపాటి రాధాకృష్ణ, కెమేరా: యు. రాజగోపాల్, నిర్వహణ: వై. కన్నప్ప, కళ: స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీధర్.

ఎడిటర్: నివయి.

భరణి కంబైన్స్ తొలి చిత్రం షూటింగ్‌లో యన్.టి.ఆర్. - నాగరత్నం

'ఏక్ కువారీ ఏక్ కువారా'లో రాకేష్ రోషన్, లీనా చందావర్కర్

ఏక్ కువారి ఏక్ కువారా

ఇటీవ నవ్వుల తోటలాంటి చిత్రం. ప్రాణ్ అవతారంకోసుగా, దగాకోరుగా, హెూటల్ బ్రహ్మచారినంటూ కారు అనే పట్టె పడుచును రహస్యంగా గుట్టో పెళ్ళాడి - పిల్లను కని, ఆ తర్వాత యజమాని కూతురు దగ్గరకూడా యిలాగే ప్రేమాయణం ప్రారంభిస్తే మాటలోయిన ఆ పల్లెటూరి అమ్మాయి విక్కలో పొంగాయివచ్చి - భర్త గడపముందే బిడ్డను వదిలిపోస్తుంది. అక్కణ్ణుంచి ఆ విక్క ఎందరిచేయ్యల్లోకో వెళ్ళింది. చివరికేస్తుంది మానీ తీరాలి. కడుకట్టిన విలన్ పేషాలుపేసే ప్రాణ్ - తుంకుం, రాకేష్‌రోషన్, లీనా చందావర్కర్, రాకేంద్రనాథ్ సుందర్ మున్నగువారు నటించారు. ప్రకాష్‌మెహరా డైరెక్షన్ చేశారు. కల్యాణ్‌జీ - ఆనంద్‌జీ సంగీతం సమకూర్చారు.

ఆంధ్రలో రమా ఫిలిం స్ వారు విడుదల చేస్తున్నారు.

సినిమా

లైన్‌పేట కాల్పులపై న్యాయ విచారణ

రాష్ట్రపతికి మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబరు 12

తూర్పు గోదావరిజిల్లా తంకికుప్ప శివారు గ్రామం మూలపొలం (లైన్‌పేట)లో గత ఆగస్టు 21 వ తారీఖునుపై పోలీసు జరిపిన కాల్పుల సంఘటన సంబంధించి సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, కాల్పులకు గురైన వారికి తగిన నష్టపరిహారం యివ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వేచ్ఛ వ్యతిపాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కొండ్రు సుబ్బారావు, కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనారాయణ, పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డితో కూడిన ప్రతినిధివర్గం రాష్ట్రపతి శ్రీ గిరికి నిన్న యిక్కడ మెమొరాండం అందచేసింది.

ఈ ప్రతినిధివర్గం కాల్పులు జరిగిన ప్రాంతంలో పర్యటించి అ సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకొంది.

మూలపొలం (లైన్‌పేట) కాల్పుల ఘటనపై ప్రభుత్వంచేసిన ప్రకటన తప్పుల తడకగావున్నదని మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆ ప్రాంతంలో పోలీసు క్యాంపును ఎత్తివేయాలని, హరిజన వ్యవసాయ కార్మికులపై కొనసాగుతున్న పోలీసు దౌర్జన్యకాండను అపివేయాలని డిమాండ్ చేశారు.

తూస్వాముం ప్రయోజనాలను కాపాడేందుకు అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, వారిపై పెట్టిన తప్పుడు కేసులను రద్దుచేయాలని ప్రతినిధివర్గం రాష్ట్రపతిని డిమాండు చేసింది.

తూస్వాములకు అండగా నిలిచిన స్థానిక అధికారులను శిక్షించాలని కోరారు.

మెమొరాండంను రాష్ట్రగవర్నర్ సంజీవయ్య గారు శ్రీ కరీంకు అందచేస్తానని, ఆయన అవసరమైన చర్యలు తీసుకుంటారని రాష్ట్రపతిప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

పాతికేళ్ళ స్వాతంత్ర్యానంతరం కూడా హరిజనులపై ఈ విధంగా దౌర్జన్యాలు జరగడం ఆశ్చర్యకరమని మెమొరాండంలో పేర్కొన్నారు.

శ్రీయుతులు కోండ్రు సుబ్బారావు, భూపతి వెంకటనారాయణ, ఎం. వి. ఎస్. కనకర్, రాజబహదూర్‌గౌడ్ గారలు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్‌ను కలుసుకుని ఈ సంఘటనపై యిటీవల మెమొరాండం సమర్పించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థుల ఎన్నిక

ఆర్. టి. సి. - ఎన్నికల్లో

గుంటూరు, సెప్టెంబరు 10

గుంటూరు 1 వ డిపో నుండి ఆర్. టి. ఆర్. సికి జరిగిన ఎన్నికల్లో డిపో కమిటీకి 11 మంది, డివిజనల్ కమిటీకి ఒకరు, కేంద్ర కమిటీకి యిద్దరు ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు ఎన్నికైనారు.

వీరిపై పోటీ చేసిన ఆంధ్రా ఆర్.టి.సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ అభ్యర్థు అందరు ఓడిపోయారు.

ఈ ఎన్నికల్లో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులను గెలిపించుటలో కృషి సల్పిన కార్యకర్తలను, ఓటర్లను 1 వ డిపో యూనియన్ కార్యదర్శి శ్రీ ఎన్. మస్తాన్‌రావు ఒక ప్రకటనలో అభినందించారు.

సస్పెన్షన్ ఉత్తర్వులు ఉపసంహరిస్తే

సమ్మె విరమణ

గంగాధరరెడ్డి ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబరు 10

కోరమండల్ ఫెర్టిలైజర్స్ మేనేజిమెంటు కార్మికులపై హెూదపడిన సస్పెన్షన్ ఉత్తర్వులను, క్రిమినల్ కేసులను, విగసాధించిన తర్వాతనే ఉపసంహరించుకొనే వరకూ 21 రోజులనుండి జరుగుతున్న సమ్మె విరమించబడుతుందని ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. గంగాధరరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

శ్రీ గంగాధరరెడ్డి ఇటీవల కేంద్ర కార్మిక మంత్రిని, పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రిని ఢిల్లీలో కలుసుకున్నారు.

ఈ విషయమై కేంద్రమంత్రులు సంజీవయ్య కూడా మేనేజిమెంటు పాటించడం లేదని అయన అన్నారు.

పరువుం ఉత్పత్తి అవసరం దృష్ట్యా, పరిశ్రమలో సాధారణ పరిస్థితులు నెలకొల్పుటకు కేంద్ర మంత్రులు సంజీవయ్య మేనేజిమెంటు అంగీకరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

నాలుగు సోషలిస్టు దేశాలతో దౌత్య సంబంధాలు

ఫిలిప్పైన్స్ నిర్ణయం

మనీలా, సెప్టెంబర్ 11

తూర్పు జర్మనీ, హంగరీ, పోలెండ్, బల్గేరియాలతో దౌత్య సంబంధాల నేర్పరచుకోవాలని ఫిలిప్పైన్స్ ప్రభుత్వం నిర్ణయించుకుంది.

మంత్రివర్గ సమావేశానంతరం పత్రికా ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని ప్రకటించారు.

ఎరువుల లారీ స్వాధీనం

నైనవరం గేటువద్ద

విజయవాడ, సెప్టెంబరు 11

ఎరువులను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని నైనవరం గేటువద్ద యీ నెల 8 వ తేదీన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

లారీలో 48 బస్తాల ఎరువులు వున్నాయి. విజయవాడలో అధిక ధరలకు అమ్మేందుకు పర్మిట్లు లేకుండా వెళుతలేదనుండి యీ లారీని తీసుకువస్తున్నారు.

డి. కృష్ణమూర్తి, ఎ. కరీమ్, డి. కృష్ణలను అరెస్టు చేశారు. సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ పి. వీరభద్రరావు నాయకత్వాన లారీని స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను కోర్టులో హాజరుపరచగా యీనెల 19 వ తేదీ వరకు రిమాండ్‌కు పంపారు. (వి. వి)

రైల్వేమార్గంపై బైఠాయించిన ఉద్యోగులపై బలప్రయోగం

హైదరాబాద్, సెప్టెంబరు 11

సమ్మె చేస్తున్న రైల్వే ఉద్యోగులు, సికింద్రాబాద్ సబ్‌వేలో వున్న హెూలీ రైల్వేస్టేషన్‌వద్ద, రైల్వేలైన్‌పై బైఠాయించడంతోవారిపై పోలీసులు బలప్రయోగంచేశారని ఒక రైల్వే అధికారి నేటి సాయంత్రం ఇక్కడ పత్రికలవారికి చెప్పాడు.

రైల్వే రక్షణ దళానికి చెందిన ఒక ఇన్‌స్పెక్టర్ ఒక ఉద్యోగిపై దౌర్జన్యం చేసినందుకు నిరసనగా ఉద్యోగులు నిన్నటినుంచి సమ్మె చేస్తున్నవిషయం పాఠకులకుతెలిసిందే.

దక్షిణ రైల్వేను ఉత్తరరైల్వేతో కలిపే బాటవేదు జంక్షన్‌వద్దకూడా రైళ్ళ రాకపోకలకు ఉద్యోగులు అంతరాయం కలుగజేయటం వల్ల రైల్వే ప్రతినిధి ఒకరు అందోళనను వ్యక్తం చేశారు.

హెూలాలీస్టేషన్‌వద్ద ఉద్యోగులను రైల్వే మార్గంనుంచి బలాత్కారంగా తొలగించారు.

ఉద్యోగుల అందోళన బలంగా అన్ని స్థానిక రైళ్ళను రద్దుచేశారు. బెంగళూరు, మన్మాడ్‌వంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళే రైళ్ళను మామూలుగా నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రైల్వే ఉద్యోగులు నేటి మధ్యాహ్నం ప్రదర్శన జరిపారు. సమ్మెను విరమించేందుకు, ఉద్యోగిపై చేయిచేసుకున్న అధికారి క్షమాపణ చెప్పాలని నినాదం విధించారు.

రైల్వే మార్గంపై బైఠాయించిన జరిపిన ఉద్యోగులపై పోలీసులు లాఠీఛార్జీ చేశారని, వందమందికిపైగా ఉద్యోగులను కస్టడీలోకి తీసుకున్నారని ఉద్యోగులు తెలిపారు.

రు.10 వేలు విలువగల ఎరువులు అమ్మకం

పిడుగురాళ్లలో కమ్యూనిస్టు కార్యకర్తలచే

పిడుగురాళ్ళ, సెప్టెంబరు 11

గుంటూరుజిల్లా వల్లూరు శాఖ కాకి పిడుగురాళ్ళలో ఈనెల 6 వ తేదీన సుమారు రు. 10 వేలు విలువజేసే ఎరువులు అక్రమ రవాణా చేస్తున్న బ్యాసును కమ్యూనిస్టు కార్యకర్తలు పట్టుకొని సరుకు తీసుకొన్నారు.

దొంగ బిల్లులపై నెడుతున్న యీ సరుకును కమ్యూనిస్టు, యువజన సమాఖ్య కార్యకర్తలు (28x28 కర్రలు) కం బోలు రేటుకు రైతులకు అమ్మివారు.

శాఖాకార్యదర్శి శ్రీ జి. కృష్ణమూర్తి నాయకత్వంలో శ్రీయుతులు పిల్లి ప్రేమానందం, పేరు బాపిపీరా, తాడిమళ్ళ వెంకటేశ్వర్లు తదితర కార్యకర్తలు యీ కార్యక్రమం నిర్వహించారు.

కోర్టు ముందు హాజరుపరచాలని సవ్వాల్ పిటిషన్

సుప్రీంకోర్టు తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

హెూలియన్ కార్పన్ పిటిషన్ పై విచారణ జరిగేదుకు తనను తప్పకుండా కోర్టులో హాజరుపరచాలని కోరుతూ సక్సులెట్ నాయకులు శ్రీ కానుసన్యాల్ దాఖలు చేసుకున్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు 'కన్‌స్టిట్యూషన్ బెంచ్' నేడు తిరస్కరించింది.

తన ప్రాథమిక హక్కులకు భంగకరంగానూ, చట్ట విరుద్ధంగానూ తనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్బంధంలో వుంచటాన్ని శ్రీ సన్యాల్ తనపిటిషన్‌లో సవాలు చేశారు.

విశాఖపట్నం స్పెషల్ మెజిస్ట్రేట్ ఉత్తరువుం మేరకు విశాఖపట్నం సెంట్రల్ జైలులో విచారణలోవున్న ఖైదీగా నిర్బంధంలో వుంచారు.

శ్రీ సన్యాల్ పెట్టుకున్న హెూలియన్ కార్పస్ పిటిషన్‌ను అనుమతిస్తూ సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్, వెంటనే సిటీ సెషన్స్ కోర్టుముందు హాజరుపరిచనవసరం లేదని ఉత్తరువు జారీ చేసింది.

చలసాని జగన్నాధరావు సంతాపం

మూడీదిరు, సెప్టెంబరు 11

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి మాలెంపాటి బాలభాస్కరరావు హత్య పట్ల మూడీదిరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని జగన్నాధరావు నేడొక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

ఈ దారుణ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అయన డిమాండ్ చేశారు.

తాడేపల్లిగూడెం పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సంతాపం

తాడేపల్లిగూడెం పట్టణ ట్రేడ్ యూనియన్‌కౌన్సిల్, ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ తాడేపల్లిగూడెం శాఖ నేడు వేరు వేరు ప్రకటనల్లో అయన మృతి పట్ల సంతాపం ప్రకటించాయి.

ప్రకాశంజిల్లా యువజన నాయకుడు శ్రీ దనిశెట్టి సుబ్బారావు ఒంగోలులో నేడొక ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

శ్రీ బాలాజీదాసు

రాజమండ్రి, సెప్టెంబరు 11

తూర్పు గోదావరిజిల్లా మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బాలాజీదాసు నేడొక ప్రకటనలో, శ్రీ బాల భాస్కరరావును దారుణంగా హత్యచేసిన వారిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. అయన కుటుంబీకులకు సానుభూతిని ప్రకటించారు.

శ్రీ బాల భాస్కరరావు దారుణంగా హత్యచేయబడ్డారన్న వార్త తమను ప్రగాఢ సంతాపానికి గురిచేసిందని, అయన సేవలు తమ తెన్నెటికి అదర్శంగా వుంటాయని నూడీదీరు ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు శ్రీ వి. హెచ్. వి. రామారావు నేడొక ప్రకటనలో తెలిపారు.

మహిళా సంఘం సంతాపం

విజయవాడ, సెప్టెంబర్ 11

కమ్యూనిస్టు నాయకులు మాలెంపాటి బాలభాస్కరరావు మృతిపట్ల నేడిక్కడ జరిగిన పట్టణ మహిళాసంఘం సమావేశం ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించింది.

మంగళగిరి యువజన సమాఖ్య సంతాపం

మంగళగిరి, సెప్టెంబరు 11

గుంటూరుజిల్లా, మంగళగిరి పట్టణ యువజన సమాఖ్యలు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు మృతికి తమ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

ఢిల్లీలో ఇంజనీర్ల, డాక్టర్ల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

జి. ఎ. యస్, తో సమానంగా వేతనాలు పెరగాలన్న డిమాండ్‌కు కేంద్ర హోంమంత్రి తిరస్కరించినందుకు నిరసనగా నేడు ఢిల్లీలో అనేక వందలమంది ఇంజనీర్లు, డాక్టర్లు ప్రదర్శన జరిపారు.

అఖిలభారత విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్, డాక్టర్ల అసోసియేషన్‌లు ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశాయి.

నిల్వదార్లపై పోరాటం

గృహిణులకు ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

తమ తమ ప్రాంతాలలోని దొంగ నిల్వదారులను, కల్తీదార్లను, బ్లాక్ మార్కెట్టు దారులను బహిర్గతపరిచి అధికారుల దృష్టికి తీసుకు రావడంలో గృహిణులు ప్రధానపాత్ర నిర్వహించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ ఒక మహిళాసభలో ప్రసంగిస్తూ పిలుపునిచ్చారు.

నిత్య జీవితావసర వస్తువులను దాచి పెట్టేవారిని సమాచారం మహిళలకు బాగా తెలుసునని, అందుచేత వారిని బహిష్కరించడం మాత్రమేగాక వారికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఎ. ఐ. సి. సి. మహిళా విభాగం, మహిళా స్వచ్ఛంద సేవా సంస్థ, గృహిణుల అసోసియేషన్, అఖిలభారత మహిళాసభ ఈసభను ఏర్పాటు చేశాయి.

ప్రతి ప్రాంతంలోనూ నిల్వదార్లను, కల్తీదార్లను వ్యతిరేకంగా పిది కమిటీలను ఏర్పాటు చేసినట్లయితే నిత్య జీవితావసర వస్తువుల ధరలు తప్పనిసరిగా తగ్గుతాయని ప్రధాని అన్నారు.

దారిద్ర్యం అనేది ప్రపంచ లక్షణం. అందుచేత దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఎంతో కృషి చేయవలసి వుంటుందని ఆమె చెప్పారు.

యుగోస్లావియాలో విమాన ప్రమాదం

బెల్గ్రేడ్, సెప్టెంబరు 11

యుగోస్లావియా విమానసంస్థకు చెందిన కాలవెల్లి విమానం టిరోగ్రాండ్‌వద్ద నేడు కూలిపోయినట్లు యుగోస్లావియా రేడియో తెలియజేసింది.

13-9-73 గురువారం



సూర్యాపేటలో

హమాలీలపై పోలీసుల దౌర్జన్యం

నిరసనగా వెయ్యిమంది ప్రదర్శన; సమ్మె కొనసాగింపు

సూర్యాపేట, సెప్టెంబరు 11

నల్లగొండజిల్లా సూర్యాపేట పట్టణంలో మురళీ కృష్ణా రైస్‌మిల్లు హమాలీలపై పోలీసు దౌర్జన్యానికి నిరసనగా ఈ నెల 8వ తేదీన సుమారు 10-0 మంది హమాలీలు శ్రీ పుసుమలు ప్రదర్శన జరిపారు. తర్వాత కార్యాచరణ కమిటీ అధ్యక్షులు శ్రీ శ్యామ సుందర్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

బహిరంగసభలో మిల్లు యజమానులు, పోలీసుల దౌర్జన్యాన్ని, ప్రభుత్వ అస్పత్రి డాక్టరు సహాయ నిరాకరణ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్ యూనియన్, హరిజన్‌సేవా సంఘ్, డి. ఎం. కె. కాంగ్రెసు పోలిస్టు ప్రసంగించారు. నాయకులు ప్రసంగించారు.

మురళీకృష్ణ రైస్‌మిల్లు హమాలీలు యిప్పటికైనా మిల్లు యజమానులు దొంగతనం అరోపించి, పోలీసులకు అప్పగించుటగా, పోలీసులు వారిని తీవ్రంగా కొట్టి ప్రమాదకర పరిస్థితుల్లో అసుపత్రిలో చేర్చారు. కార్మికులమధ్య సామరస్యం నెలకొల్పవలసిన ప్రభుత్వ అసుపత్రికి యితర కార్మికులు వెళ్ళగా, వారిని అసుపత్రిలోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. వీటికి నిరసనగా కార్మికుల ప్రదర్శన, బహిరంగసభ జరిపారు.

నిరసన ప్రదర్శన అనంతరం కార్మికులు వసూళ్లకి వెళ్ళగా మార్కెటు బంద్ చేసి, మిల్లర్లు, వ్యాపారస్తులు లారీలకు సరుకులు ఎత్తుతున్నారు.

మళ్ళారు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు కార్యాచరణ సమితి సభ్యులను, మిల్లర్లను పిలిపించి, వివాదం పరిష్కరించుకోవలసిందిగా కోరారు.

దానిపై కార్యాచరణ సమితి పోలీసులు ఉపసంహరించుకో వలసిందిగాను, అసువత్రిలోని కార్మికులకు నష్టపరిహారం ఇవ్వవలసిందిగాను, భవిష్యత్తులో మిల్లర్లు కార్మికులకు మధ్య ఏర్పడే వివాదాలను మేస్త్రీలు, యూనియన్‌ల్వారా పరిష్కరించుకోవలసిందిగాను, ప్రదర్శన రోజున లారీలకు మిల్లర్లు ఎత్తిన సరుకులు అయ్యేకూలి కార్మికులకు యివ్వకలసిందిగా కోరడంకో మిల్లర్లు వాటిని నిరాకరించారు.

మళ్ళారు సెప్టెంబరు 10 వ తేదీన మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి మిల్లర్లను కార్యాచరణ సమితి సభ్యులను పిలిచి, పరిష్కారంకోసం ప్రయత్నించారు. సంప్రతింపులు విఫలమయాయి.

ఇక విడిచేక కార్మికులు సమ్మె చేయాలని కోసాగిస్తున్నారు.

వెంటనే జోక్యంచేసుకుని సమ్మెను పరిష్కరించవలసిందిగా కోరుతూ కార్యాచరణ సమితి కరీంకు, జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు అధికారు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు టెలిగ్రాములు యిచ్చారు. మిల్లర్లు, గుమాస్తాలు లారీలకు సరుకులు ఎత్తుతూ లారీలో తుగుతూ, కార్మికులకు వ్యతిరేకంగా పనిచేయిస్తూ, వారిని కవ్విస్తున్నారు.

183 మంది పాక్ యుద్ధ ఖైదీల విడుదల

భారత - బంగ్లాల నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

త్రీవ్ర అస్వస్థతకు గురైన 183 మంది పాక్ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్‌కు పంపాలని భారత్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు నిర్ణయించాయి. వీరిలో ఇద్దరు ప్రాతికేయులు, ఒక మహిళ, అమె పసిబిడ్డ వున్నారు.

పాక్ ప్రభుత్వానికి ఇదిఅనుకూలంగావున్నట్లయితే సెప్టెంబరు 15న వాఘా చెక్‌పోస్టు నుండి వీరిని తరలించటానికి ఏర్పాటుచేస్తారు.

ఈ విషయాన్ని పాక్ ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ప్రధానాధికారిని కోరారు.

జెనీవా ఒప్పందం ప్రకారం అస్వస్థులైన, గాయపడిన పాక్ యుద్ధ ఖైదీలను దశలవారీగా భారత-బంగ్లాదేశ్ ప్రభుత్వాలు పాకిస్తాన్‌కు

కోసీ కాలువ త్రవ్వకం ఆపివేత

ఖాట్మండు, సెప్టెంబరు 10

హిమాలయలో అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కోసీ కాలువ త్రవ్వకం పని గత మేనెలలో ఆపివేశారు.

ఈ కాలువ నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. నేపాల్ ప్రాంతంలో కాలువ పొడవునా 35 కిలో మీటర్ల ప్రాంతంలోవున్న నేపాల్ రైతులకు చెందిన భూములకు నష్టపరిహారం చెల్లించే సమస్యపై తలెత్తిన వివాదం కారణంగా కోసీ కాలువ త్రవ్వకం పని ఆగి పోయిందని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి.

"పాత్రికేయులను రిట్రెంచ్ చేయరాదు"

ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల మహాసభ హెచ్చరిక

హైదరాబాదు, సెప్టెంబరు 11

న్యూస్‌ప్రింటు కోతను సాకుగా తీసుకొని పత్రికా సంస్థల మేనేజిమెంటు తమ సంస్థల నుండి పాత్రికేయులు ఎవరినీ రిట్రెంచి చేయరాదని ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఒక హెచ్చరిక చేసింది.

ఉద్యోగులను రిట్రెంచి చేసే మేనేజిమెంట్లకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణతోసహా అన్నిఆందోళనలు జరుపుతామనీ, పాత్రికేయులంతా అందుకు సిద్ధంగా వుండవలసిందిగాను కొత్తగూడెంలో గత ఆదివారం నాడు జరిగిన 18 వ వార్షిక మహాసభ విజ్ఞప్తి చేసింది.

వర్కింగ్ జర్నలిస్టుల రిట్రెంచిమెంటును ఆపు చేయించవలసిందిగాను, పార్లమెంటులో ప్రభుత్వం యిచ్చిన హామీలను కట్టుబడి వుండవలసిందిగాను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

న్యూస్ ప్రింటు కోత విధించిన తర్వాత, అనేక పత్రికలు తమ పేజీలలో ఎక్కువ కాలాలతో వార్తలకు బదులు, అక్షరాలయిడ్ మెంట్లతోనే నింపివేస్తున్నాయనీ, వర్యవసానంగా పత్రికా సంస్థల ఆదాయాలు యిటీవలి మాసాల్లో విపరీతంగా పెరిగిపోయాయని మరొక తీర్మానంలో తెలియజేసింది.

పత్రికా సంస్థల మేనేజిమెంట్లు ప్రదేశ్ వర్యగా మొపనీ విలేకరులను రిట్రెంచి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, కొన్ని పత్రికలు యిదివరకే వారికి నోటీసులు కూడా యివ్వడం జరిగిందనీ తెలియజేసింది.

మహాసభ ఈ క్రింది అఫీసు బేరర్లను ఎన్నుకున్నది:

అధ్యక్షులు: శ్రీ వి. జి. బాలకృష్ణ, ఉపాధ్యక్షులు: శ్రీ జి. రామారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. పార్థసారథి, కార్యదర్శులు వై. శేఖర్, వి. కె. యం. తిలక్, కోశాధికారి: శ్రీ వి. ఎ. ఓజా

మహాసభ మరో పదిమంది కార్యవర్గ సభ్యుల్ని, 12 మంది జాతీయ సమితి సభ్యుల్ని ఎన్నుకున్నది.

ప్రజలచే ఆహారధాన్యం స్వాధీనం

పైనూరు, సెప్టెంబరు 11

గరగర్రాత్రి మాండ్యా మహల్లాలోని అనేక ఆహార ధాన్యం గోదాన్లపైన, దుకాణాలపైన పేదమంది అన్నార్తులు ఒక్కసారిగా దాడిచేసి ధాన్యాలను స్వాధీనం చేసుకున్నారు.

8 షాపులు, ఒక రైస్‌మిల్లు, మూడు గోదాన్ల నుంచి ప్రజలు ధాన్యం వశం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీసులు దాన్ని వాయువును ప్రయోగించి 40 మందిని అరెస్టు చేశారు.

ఈ ప్రాంతంలో బాలాజాలంనుంచి కిలో బియ్యం మూడు రూపాయలకొన్న అమ్ముతున్నారు.

సామాన్య ప్రజానీకం ఆ ధరకు బియ్యం కొనుక్కోలేక అల్లాడిపోతున్నారు.

మామయ్యామనంఆప్యాయతతో
పెంచుకున్నసంబంధాలుముక్కలయి
పోటీనికి నేనుబాధ్యుడనికాదని
నీకుతెలుసు-గతాన్నితలుచుకొని
ఏంలాభం! అదంతాజరిగిపోయినకథ!

తప్పక చూడండి!

పూర్ణ అమ్మవారు
పల్లెటూరిబావ
నిర్మాత: ఎడిదుసుబ్బారావు, కెవిప్రభుగాత్మ
కథ, దర్శకత్వం: కవదయగు
N.V.K.R.

నేడే ఉదయం ఆటతో ప్రారంభం
రాజశ్రీ పిక్చర్స్ సమర్పించు యంజిడి ప్రసాద్ వారి
లోకం చుట్టిన వీరుడు
తెలుగు (శాస్త్రీయ కథలరీ)
దర్శకత్వం యం.జి.ఆర్
రాజశ్రీ, లతా
విజయవాడ — వెంకటేశ్వర (ఎ.సి.) లో
నేటినుండి మొదటి రెండు క్లాసులకు అడ్వాన్సు బుకింగు కలదు

నేడే ఉదయం ఆటతో ప్రారంభం
విజయవాడ .... శేష్‌మహల్ [ఎ.సి.]
వైజాగ్ .... రాజేశ్వరి కళామందిర్
14-9-73 నుండి
ఉదయం ఆటతో ప్రారంభం
గుంటూరు .... రంగమహల్
కాకినాడ .... పద్మనాభాటాకీస్
కర్నూలు .... నేతాజి
కడప .... శ్రీనివాస
*పెళ్ళికాని అమ్మాయిలు జాగ్రత్త!
*పట్టున్నవారి ఇన్సెట్టిలు జాగ్రత్త!
*మీ పరువిల్లలు జాగ్రత్త!
*కార్లు,మోటారుసైకిళ్ళు జాగ్రత్త!
ప్రాణ్, శత్రుఘ్ను సిన్హా
బిశోద్‌ఖన్నా-ప్రేమ్‌చోప్రా
మక్‌మోహన్
మనవారంగ నటించిన
5 పాయింట్ వన్
కథ, దర్శకత్వం
సంగీతం: R.D.బర్మన్
S.S.ఫిలింస్ లిమిటెడ్
నీడెడ్ : మహబూబ్ ఎంటర్‌ప్రైజెస్

"ఆడదాని జీవితం అందమైన పడవ
సమాజం ప్రవహించేనీరు పడవనీటిలో తిరిగినా
నీటిని పడవలోనికి రానివ్వకూడదు
ప్రతి మహిళ చూడవలసిన చిత్రం!"
3 వ వారం
వారసురాలు
కథ, నిర్మాత: బి.వి.కృష్ణమూర్తి B.A.,
కూర్పు, దర్శకత్వం: బి.హనివాదాదాకుమార్
మాటలు, పాటలు: గోపి
సంగీతం: యం.యస్. శ్రీరామ్
ఆంధ్రశ్రీ కుమారస్వామి రిలీజ్
ప్రైజాంగారదాళిలింపి, నీడెడ్ జయలక్ష్మి పిక్చర్స్
Nakkay

2 వ వారం
కృష్ణకిషోర్ ప్రొడక్షన్స్
మమత
కథ, నిర్మాత కె.సి.శేఖర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం పి.చంద్రశేఖరరెడ్డి B.A.,
మాటలు: బిన్నిశెట్టి, అప్పలాచార్య పాటలు: ఆత్రేయ, అప్పలాచార్య
సంగీతం: చెలిమహదేవన్ ఫైట్స్: రాజు, రామ్
కూర్పు: కోటగిరి గోపాలరావు కళ: వెంకట్రావు
ఆంధ్రజ్యోతి రిలీజ్ ఫైనాన్షియల్ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ నీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్ ఫైనాన్స్: మూవీలాండ్ మూవీస్

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ (ప్రింటర్ అండ్ పబ్లిషర్) పి. వెంకటేశ్వరరావు చే ప్రచురితం. ఎడిటర్: పి. రామకోటయ్య, బాధ్యత: పి. సుబ్రహ్మణ్యం (ప్రింటర్). విజయవాడ — 520004 R. No: 14/57